ntnews.com
నమస్తే తెలంగాణ
మంగళవారం 7 నవంబర్ 2023

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

• సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ • బన్సీలాల్ పేట్ డివిజన్‌లో విస్తృత ప్రచారం


హమాలిబస్తీలో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



బోయిగూడ సభలో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

బన్సీలాల్‌పేట్, నవంబర్ 6 : నేను మీ వాడిని.. ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలన్నీ పరిష్కరిస్తా.. హ్యాట్రిక్ విజయం అందించాలని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని పద్మారావునగర్, ఈశ్వరమ్మ బస్తీ, నాగదేవత ఆలయం, హమాలిబస్తీ, చిదానందం కాలనీల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాలనీలు, అపార్ట్‌మెంట్‌లు, బస్తీల్లో ఆయనకు మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. 'మా అభిమాన శీనన్నా మీదే గెలుపు అన్నా' అంటూ ఆయనకు విజయతిలకం దిద్ది ఆశీర్వదించారు. అపార్ట్‌మెంట్ వాసుల సమస్యలను తప్పకుండా పరిరిస్తామని ఆయన తెలిపారు. హమాలి బస్తీ కమ్యూనిటీ హాలు వద్ద స్థానికులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి అని అన్నారు. ఎన్నికల


మంత్రికి విజయతిలకం దిద్దుతున్న మహిళ

తరువాత మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ సర్కారేనని, చెప్పిన విధంగా హమాలీబస్తీలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం చేపడతామని ప్రకటించారు. బస్తీవాసులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికే బస్తీ దవాఖాన ఏర్పాటు చేశామన్నారు. మెనిఫెస్టోలో ప్రకటించిన విధంగా గ్యాస్ సిలిండర్‌ను రూ.400 వందలకే అందిస్తామని, రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ, ఆడపిల్ల పెండ్లికి రూ. 2 లక్షల ఆర్థిక సాయం, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 15 లక్షల వరకు వైద్య సేవలు పొందవచ్చని చెప్పారు. అర్హులైన వారికి దళితబంధు పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. ప్రచారంలో బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత, బీఆర్ఎస్ ఇన్‌చార్జీ జీ.పవన్‌కుమార్ గౌడ్, ఏసూరి మహేశ్వరరావు, కే.లక్ష్మిపతి, ఏనుగు పుశ్వంత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, కార్యదర్శి ఎం.మహేందర్, ఆంబులెన్స్ సురేశ్, సుధాకర్‌రెడ్డి, యాదగిరి యాదవ్,


మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

రాజు, శ్రీనివాస్, హరిచారి, నాగలక్ష్మి, శోభారాణి, లావణ్య, అమృత, లక్ష్మి, అనిత, సునీత, హమాలిబస్తీ నాయకులు సుభాశ్, యాదగిరి, కుశాల్, శ్యామ్, రాందాస్, సత్యనారాయణ, సంపత్, దుర్గా, కౌసల్య, సందీప్, రవికుమార్ పాల్గొన్నారు.

### శీనన్నకు విద్యార్థుల ఘనస్వాగతం

పాదయాత్రకు వచ్చిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు పద్మారావునగర్‌లోని శ్రీసాయివిజ్ఞాన భారతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. కళాశాల కరస్పాండెంట్ ఎ.సాయిబాబా మంత్రికి శాలువాతో సన్మానించారు.

### అపార్ట్‌మెంట్‌ల నుంచే ఆశీర్వాదం..


పాదయాత్రకు వచ్చిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు పద్మారావునగర్‌లోని పలు అపార్ట్‌మెంట్‌ల్లో నివసించే ప్రజలు ఘన స్వాగతం పలికారు. తమ కాలనీలలో అనేక సమస్యలను పరిష్కరించినందుకు కృతజ్ఞతగా బీఆర్ఎస్‌కే స్వచ్ఛందంగా మద్దతు ఇస్తామని వారు అన్నారు. అపార్ట్‌మెంట్ వాసులు ఎలాంటి సమస్యలు ఉన్నా తన వద్దకు నేరుగా వచ్చి చెప్పాలని, వెంటనే పరిష్కరిస్తానని మంత్రి వారితో అన్నారు. సప్తగిరి అపార్ట్‌మెంట్‌లో తెలంగాణ గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఆయాచితం శ్రీధర్, ఇతర సభ్యులు మంత్రిని సన్మానించారు.

### అపార్ట్‌మెంట్ వాసులకు అండగా ఉంటా : మంత్రి


నియోజకవర్గంలోని అపార్ట్‌మెంట్‌లు, కాలనీల్లో నివసించేవారి సమస్యలను పరిష్కరిస్తామని బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని న్యూబోయిగూడ ఎంఎన్‌కే విట్టల్ సెంట్రల్ కోర్ట్ అపార్ట్‌మెంట్‌లో పరిసరాలలోని పలు అపార్ట్‌మెంట్‌లు, కాలనీ వాసులతో 'ఫేస్ టు ఫేస్ విత్ తలసాని' పేరుతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు ప్రస్తావించిన సమస్యలను ఆయన సావదానంగా విన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల అనంతరం తమ ప్రభుత్వమే ఏర్పడుతుందని, అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులతో కలసి బోయిగూడలో పర్యటిస్తానని, సమస్యలన్నీ పరిష్కరిస్తామని అన్నారు. మెట్రోరైల్ కోసం రోడ్డు విస్తరణ, ఆటోగ్యాస్ స్టేషన్ ఏర్పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు భారీ మెజారిటీతో తనను గెలిపించాలని ఆయన కోరారు. మూడోసారి బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత, బీఆర్ఎస్ ఇన్‌చార్జీ జీ.పవన్‌కుమార్ గౌడ్, ఏసూరి మహేశ్వర్‌రావు, కే.లక్ష్మిపతి, ఏనుగు పుశ్వంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, లంబుశ్రీను, డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్‌రాజు, కార్యదర్శి ఎం.మహేందర్, ఎంఎన్‌కే విట్టల్ సెంట్రల్ కోర్ట్ అపార్ట్‌మెంట్ అధ్యక్షుడు డాక్టర్ జి.హనుమాండ్లు, కార్యదర్శి ఉమాశంకర్, న్యూబోయిగూడ రెసిడెంట్స్ అసోసియేశన్ అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్ రావు, శ్రీనివాస్‌గౌడ్, ప్రభావతి, సాయినాథ్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ నాయకురాలికి మంత్రి పరామర్శ

**అమీర్‌పేట్ :** అమీర్‌పేట్ డివిజన్‌లోని బాపునగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకురాలు రాణిబాయి కుమారుడు దీపక్(36) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్సపొందుతూ సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోమవారం వారి నివాసానికి వెళ్లి రాణిబాయి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దీపక్ పార్థివదేహంపై పూలమాల ఉంచి నివాళిలర్పించారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, బీఆర్ఎస్ నాయకులు హనుమంతరావు, అశోక్ యాదవ్, హరీసింగ్ తదితరులున్నారు.


ఇంటింటి ప్రచారంలో భాగంగా మహిళలకు నమస్కరిస్తున్న మంత్రి తలసాని


పద్మారావునగర్‌లోని సప్తగిరి అపార్ట్‌మెంట్‌లో మాట్లాడుతున్న మంత్రి తలసాని


శ్రీసాయివిజ్ఞాన భారతి కళాశాల విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి తలసాని

## బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం


పాటిగడ్డ బస్తీలో ప్రచారం చేస్తున్న బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి

బేగంపేట్, నవంబర్ 6 : అభివృద్ధిని గమనించి ఓటు వేయాలని బేగంపేట్ కార్పొరేటర్ టీ. మహేశ్వరి ఓటర్లకు కోరారు. అభివృద్ధి చేసే నాయకులను ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. సోమవారం తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు మద్దతుగా ఆమె బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి బేగంపేట్ పాటిగడ్డ బస్తీల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారం చేశారు.


ఓటు అభ్యర్థిస్తున్న మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణగౌడ్

అదేవిధంగా రాంగోపాల్‌పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణగౌడ్ తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు మద్దతుగా సోమవారం రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్ల నుంచి శీనన్నకు మంచి స్పందన వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కస్తూరి, ఝాన్సీ. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే ముదిరాజ్‌లకు న్యాయం


కాసాని జ్ఞానేశ్వర్‌ను కలిసిన అశోక్ ముదిరాజ్

బన్సీలాల్‌పేట్, నవంబర్ 6 : ఇటీవల బీఆర్ఎస్‌లో చేరిన ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను సోమవారం బన్సీలాల్‌పేట్ డివిజన్‌కు చెందిన ముదిరాజ్ మహాసభ సనత్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ డాకి అశోక్ ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ కోసం ఉద్యమం జరిగినప్పటి నుంచి తాము సీఎం కేసీఆర్ వెంటే ఉన్నామని, ఆయన ద్వారానే ముదిరాజ్‌లకు న్యాయం లభిస్తుందని విశ్వసిస్తున్నామని అశోక్ పేర్కొన్నారు. సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విజయం కోసం పనిచేస్తున్నామని అన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు



ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 6: తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పల్లె లక్ష్మణ్‌గౌడ్ ఆధ్వర్యంలో తార్నాక డివిజన్ లాలాపేట శాంతినగర్‌లో స్థానిక మైనారిటీ నాయకులు, యువకులు భారీ ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. వారికి సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావుగౌడ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పల్లె లక్ష్మణ్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, పద్మారావు నాయకత్వం నచ్చడంతో సుమారు 250 మంది యువకులు, మహిళలు బీఆర్ఎస్‌లో చేరారని చెప్పారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు జలీల్, దినేశ్, జావీద్, ఉమర్ ఉన్నారు.